

# గిరిజన మహిళలకు ఐటీడీఏ ప్రోత్సాహం

కలెక్టర్ రాజర్షి షా - ఐటీడీఏ ఆధ్వర్యంలో రూ.12లక్షలతో ఏర్పాటు చేసిన శానిటరీ నాప్కిన్స్ ప్రారంభం


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 14 ఫిబ్రవరి 2025 | ■ 09 పేజీలు






# తునికాకు సేకరణ ఇంకెప్పుడు?

- తునికాకు సేకరణపై అధికారుల నిర్లక్ష్యం
- ఇప్పటికీ ప్రారంభంకాని ప్రక్రియ
- గతేడాది చెల్లింపుల్లో కూడా తీవ్ర జాప్యం
- గుత్తేదార్లు, కూలీల్లో ఆందోళన
- కట్ట ధర పెంచినా కనిపించని ప్రయోజనం
- జనవరిలోనే పనులు పూర్తి చేయాల్సి ఉంది..
- జిల్లావ్యాప్తంగా 1706.89 చదరపు కి.మీ. విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న అటవీ ప్రాంతం
- గత ఏడాది చెల్లింపుల్లోనూ తీవ్ర జాప్యం..

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వ్యవసాయం తర్వాత ప్రధాన ఉపాధి తునికాకు సేకరణ.. జిల్లాలో విస్తారంగా అడవులు ఉండటంతో వేసవిలో గిరిజనులు, గిరిజనేతరులు దీని. ద్వారా ఉపాధి పొందుతున్నారు. అయితే ఈ ఏడాది తునికాకు సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదు. అటవీశాఖ కూడా ఆ దిశగా కసరత్తు ప్రారంభించకపోవడంతో కూలీలు, గుత్తేదార్లు ఆందోళన చెందుతున్నారు. దీంతో గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. ఇంకా టెండర్ దశలోనే ఉండడంతో ఆకు సేకరణ ప్రారంభంపై అయోమయమే కనిపిస్తుంది. జిల్లాలో అటవీ ప్రాంతం 1706.89 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగి ఉంది. జిల్లాలోని ఆదిలాబాద్, ఇచ్చోడ, ఉట్నూర్ సబ్ డివిజన్‌లలో ఆకు సేకరణను ప్రారంభించాల్సి ఉంది. ఇప్పటికి కొన్ని యూనిట్లలో కొమ్మకొట్టడం(చాక్‌తరస్) ప్రక్రియను మొదలు పెట్టనే లేదు. అయితే ఇప్పటికీ ఆకు సేకరణ ప్రక్రియను ప్రారంభించక పోవడంతో కూలీల ఉపాధిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆశించిన స్థాయిలో యూనిట్లు అమ్ముడు పోకపోవడంతో మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# కాంగ్రెస్ సత్తా చాటాలి

### తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
- కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా
- నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమావేశం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని భారీ మెజార్జీతో గెలిపించుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని రాంనగర్ కాలనిలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అవినీతి పాలనను ఎండగట్టాలన్నారు. పార్టీ కోసం కష్ట పడ్డ ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.




## పంచాయతీ ఎన్నిలకు

# సిద్ధంగా సిబ్బంది ఉండాలి

■ ఎన్నికల విధుల నిర్వహణపై రిటర్నింగ్ అధికారుల శిక్షణా కార్యాక్రమంలో నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

పంచాయితీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఇందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఆర్ఓ, ఏఆర్ఓల విధులు, తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్‌లు ఎన్నికల నిర్వహణ, విధుల నిర్వహణపై అవగాహన కల్పించారు.


## పత్తి మార్కెట్‌లో అవినీతిపై


4లో


# విచారణ చేపట్టాలి

- స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేతోనే మార్కెట్‌కు మాయని మచ్చ
- సీసీఐ పత్తి కొనుగోళ్లలో గతంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి
- మాజీ మంత్రి జోగురామన్న ధ్వజం..





మార్కెట్ కార్యదర్శుల సస్పెన్షన్

వరంగల్ రీజియన్‌లో ఏడుగురిపై వేటు

సీసీఐ కొనుగోళ్లపై ఆరా - టీఆర్‌లో తేడాలే కారణం

ఆదిలాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత సమాచారం)

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై వరంగల్ రీజియన్‌లో ఏడుగురు మార్కెట్ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర మార్కెటింగ్ అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. (సీసీఐ) పత్తి కొనుగోళ్ల కోసం జారీ చేసిన టెంపరరీ రిజిస్ట్రేషన్(టీఆర్)లో తేడాలు గుర్తించిన అధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. సస్పెన్షన్‌కు గురైన వారిలో ఆదిలాబాద్, చెన్నూర్, పెద్దపల్లి, వరంగల్, జనగామ, భద్రాచలం, సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మార్కెట్ కార్యదర్శులు ఉన్నట్లు వరంగల్ రీజియన్ జేడీఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాల్లో, మార్కెట్ జారీ చేసిన టీఆర్‌లో తేడాలు ఉన్నట్లు గుర్తించిన ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి నిర్మల, జనగామ మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ సస్పెన్షన్‌కు గురైనట్లు పేర్కొన్నారు.

## గోల్మాల్ నిజమే

జిల్లాలో పత్తి కొనుగోళ్లలో అక్రమాలు నిజమే అని తేలింది. ఈ మేరకు విచారణ చేపట్టిన అధికారులు పలువురిపై వేటు వేశారు. ఈ అక్రమాలపై 'ప్రభాతసమాచారం' వరుస కథనాలను ప్రచురించింది.

ఈనెల 11న ప్రభాతసమాచారంలో ప్రచురితమైన కథనం

## నిపాని గ్రామంలో

# చిరుత సంచారం

- సీసీ కెమెరాల్లో దృశ్యాలు రికార్డు
- పులి సంచారం వాస్తవమే ■ అటవీ అధికారుల నిర్ధారణ

ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని నిపాని గ్రామంలో చిరుతపులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. గురువారం రైతు వేదిక సమీపంలో, లింగారెడ్డి అనే రైతు పంట చేనులో నుంచి వెళ్తున్న చిరుతను చూసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇది ఇలా ఉంటే చిరుత పులి పంట పొలాల్లో నుంచి వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయినట్లు అటవీ అధికారులు తెలిపారు. దీంతో ఈ దృశ్యాలను చూసిన నిపాని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.


వివరాలు 3లో







# పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
వచ్చే పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఇందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉండాలని సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఆర్ ఓ, ఏఆర్నిఓ ల విధులు తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్‌లు ఎన్నికల నిర్వహణ, విధుల నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం మొదలుకొని, ఎన్నికల లెక్కింపు వరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అన్ని రకాల ఫారములను జాగ్రత్తగా పూరించాలన్నారు. రోజువారీగా అన్ని నామినేషన్ల వివరాలను గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డు నందు అందుబాటులో ఉంచాలన్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, అనర్హమైన నామినేషన్లను తొలగించాలన్నారు. ఒక వ్యక్తి గరిష్ఠంగా నాలుగు సెట్ల నామినేషన్లను దాఖలు చేయవచ్చని అన్నారు. నామినేషన్ల చివరి రోజు నాటికి ఏదేని ఒక నామినేషన్‌కు మాత్రమే కట్టుబడి ఉండాలన్నారు. ఒకవేళ నామినేషన్లు తిరస్కరణకు గురైతే సదరు వ్యక్తికి తిరస్కరణ పై అప్పీలు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించాలన్నారు. ఎన్నికలకు 44 గంటల ముందు నుంచి ప్రచారానికి అనుమతి ఉండదన్నారు. ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ తనిఖీ, సీల్ వేయుట తదితర ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. ఓటర్లు తమ వెంట ప్రభుత్వంచే గుర్తించబడిన ఏదేని ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలని, గుర్తింపు కార్డు చివరి 4 అంకెలు సంబంధిత ఫారంలో నమోదు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో చెల్లుబాటు కానీ ఓట్ల గుర్తింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, డీపీఓ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ లు, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



---

**అర్హతగల వారు ఎమ్మెల్సీ ఓటు హక్కు**

# వినియోగించుకోవాలి

**మంచిర్యాల అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**మంచిర్యాల, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన జిల్లాలో జరుగనున్న పోలింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ సంస్థలు, వ్యాపారం, పరిశ్రమలు, ట్రేడ్ ఇతర సంస్థలలో పని చేస్తున్న అర్హత గల ఓటర్లు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, ప్రైవేట్ సంస్థలలో పని చేసే ఉద్యోగులు, అధికారులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా విధులలో వెసలుబాటు కల్పించడం జరుగుతుందని / సెలవు దినం ఇవ్వడం జరుగుతుందని, ఆయా సంస్థల యాజమాన్యాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తూ బీఆర్ఎస్ నాయకుల స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు

**నేరడిగొండ, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కొనసాగుతున్నప్పుడు ఎలాంటి ఫ్లెక్సీలు, ప్రచార బోర్డులు పెట్టకూడదని నిబంధన ఉన్నా అవేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు నేరడిగొండ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు. స్వాగతం ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. పూర్తి వివరాల ప్రకారం నేరడిగొండ మండలంలోని బుగ్గరాం (బీ) గ్రామంలో భీమనదేవుని జాతర నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు అవుతున్న సందర్భంగా పార్టీ నాయకులు ఎన్నికల కోడ్ ఉన్నా దాన్ని పట్టించుకోకుండా




స్వాగతం ఫ్లెక్సీలు పెట్టారు. అది చూసిన పలువురు ఎన్నికల కోడ్‌ను తుంగలో తొక్కుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వనదేవతలను దర్శించుకున్న 'అక్కలు'



**ఉట్నూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ములుగు జిల్లాలోని మేడారంలో సమ్మక్క, సారక్క మినీ జాతర రెండవ రోజు ఘనంగా కొనసాగుతుంది. గురువారం ఉదయం మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క వన దేవతల గద్దెల వద్దకు వెళ్లి ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివాసీల ఆరాధ్య దైవం సమ్మక్క సారలమ్మను మంత్రి సీతక్క, ములుగు డీసీసీ అధ్యక్షుడు అశోక్ లతో కలిసి దర్శించుకోవడం సంతోషంగా ఉందని, పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖసంతోషాలుగా ఉండాలని ప్రార్థించినట్లు సుగుణక్క పేర్కొన్నారు. సమ్మక్క, సారక్క పెద్ద జాతరకు ప్రతిసారి వచ్చి మొక్కులు చెల్లించుకుంటానని, మినీ జాతరకు మాత్రం ఇదే మొదటిసారి వచ్చానని తెలిపారు. మినీ జాతర కూడా పెద్ద జాతరను తలపించేలా ఉందని, భక్తులు తండోపతండాలుగా వస్తున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటిస్తూ వనదేవతలను దర్శించుకుని తిరుగు ప్రయాణం కావాలని సూచించారు.




**మాదక ద్రవ్య రహిత సమాజ**

# నిర్మాణానికి సమష్టిగా కృషి చేద్దాం

**మంచిర్యాల సీఐప్రమోద్**

**మంచిర్యాల, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేద్దామని మంచిర్యాల సి.ఐ. ప్రమోద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా నిర్వహించి యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ మనీషా రాథోడ్, కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి. సులేమాన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల సి.ఐ. మాట్లాడుతూ బాలబాలికలు, యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా, యువత తాము ఉన్న పరిసరాలలో ఇతరులు ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వెంటనే డ్రగ్స్ హెల్ప్ లైన్ నం. 14446 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, సామాజిక బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించి, యాంటీ డ్రగ్స్ సంబంధిత వివరణాత్మక వీడియోలను స్క్రీన్‌పై ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ రేఖ, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సందీప్, సంబంధిత అధికారులు, అధ్యాపక వర్గం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి సీఎండీ పర్యటన

**తాండూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సీహెచ్పి, కైరిగూడ ఓపెన్ కాస్టును బుధవారం రాత్రి డైరెక్టర్ ఆపరేషన్ సూర్యనారాయణ, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి సింగరేణి సీఎండీ బలరాం నాయక్ పర్యటించారు. మందమర్రి ఏరియాలో సీఎండీ పర్యటన ముగించుకొని బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో గోలేటి సీహెచ్పికి చేరుకున్నారు. సింగరేణి అధికారులు, ఉద్యోగులను కలిసి సీహెచ్పీ నిర్వాహణ, పాటిస్తున్న రక్షణ , దూళి నియంత్రణ చర్యలను తెలుసుకుని ఉద్యోగులను అభినందించారు. (కృత్రిమ మేధా)తో కూడిన రక్షణ నియమాలు వివరించే సౌండ్ సిస్టంను చూసి సిబ్బందిని సీఎండీ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎండీ మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియాకు నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. బెల్లంపల్లి ఏరియాకు నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు డిమాండ్, రవాణా పై అధికారులకు, ఉద్యోగులకు సీఎండీ దిశా నిర్దేశం చేశారు. అనంతరం అర్ధరాత్రి కైరిగూడ ఓపెన్ కాస్ట్ కు చేరుకున్నారు. ఓసీలో చేపడుతున్న రక్షణ చర్యలు, ఉత్పత్తి, యంత్రాల వినియోగం ఉద్యోగులు సమిష్టి కృషి, మహిళా ఉద్యోగులు అన్ని డిజిగ్నేషన్ పనులు చేయడం తెలుసుకొని వారిని అభినందించారు. కైరిగూడ ఈస్ట్ వ్యూ పాయింట్ కు చేరుకొని పని స్థలాలు, విద్యుత్ వెలుగుల ఏర్పాట్లను పరిశీలించారు. సీఎండీ, డైరెక్టర్లు మొక్కలు నాటారు. సింగరేణి సీఎండీ, నూతన డైరెక్టర్ల పర్యటనతో బెల్లంపల్లి ఏరియాలోని అధికారులు, ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.





## నిపాని గ్రామంలో చిరుత

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని నిపాని గ్రామంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రైతు వేదిక సమీపంలో సంచరిస్తున్నట్లు వారు చెబుతున్నారు. గ్రామానికి ఆనుకొని ఉన్న రోడ్డు పక్కనగల లింగా రెడ్డి అనే రైతు పంట చేనులో నుంచి వెళ్తున్న చిరుతను చూసినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఇది ఇలా ఉంటే చిరుత పులి పంట పొలాల్లో నుంచి వెళ్తున్న దృశ్యాలను స్థానిక సీసీ కెమెరాల్లో రికార్డు అయినట్లు తెలిపారు. దీంతో ఈ దృశ్యాలను చూసిన నిపానీ గ్రామస్తులతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాగా గత ఏడాది ఇదే మండలంలో పలు ప్రాంతాల్లో పెద్ద పులి సంచరించడమే కాకుండా అటవీ ప్రాంతంలోకి వెళ్లిన పశువులు పులి బారిన పడి మృతి చెందాయి. దాంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## పాన్ షాపులో 23 వేల చోరీ

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ఓ పాన్ షాపులో దొంగతనం జరిగిన ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. 1 టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని నటరాజ్ థియేటర్ దగ్గర ఉన్న మహరాజ్ పాన్ షాప్ లో దొంగతనం జరిగిందని పేర్కొన్నారు. యజమాని ఎప్పటిలాగే రాత్రి 10 గంటలకు షాప్ మూసేసి ఇంటికెళ్లారు. తిరిగి బుధవారం ఉదయం 6 గంటలకు షాప్ తీయగా చోరీ జరిగినట్లు గ్రహించాడు. కౌంటర్‌లో ఉన్న 23 వేల క్యాష్, ఒక మొబైల్ ఫోన్ చోరీ జరిగినట్లు పేర్కొన్నారు. షాప్ యజమాని బాధితుడు వివేక్ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ పద్మ కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వెల్లడించారు.

## రైతు బీమా పత్రాల సేకరణ



**కుభీర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని పార్డి (బి) గ్రామానికి చెందిన జంగాల హనుమల్లు అనే రైతు మంగళవారం గుండె పోటుతో మృతి చెందడం జరిగింది. దింతో గురువారం వ్యవసాయ విస్తీరణ అధికారి ఈర్ల చరణ్ మృతి చెందిన రైతు భీమా పత్రాలను సేకరించడం జరిగింది. మృతుడి భార్య గోదావరి నమని మొక్క బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డు లను తీసుకొని ప్రభుత్వం అందించే ఐదు లక్షల రైతు భీమా పతకం రైతుకు అందేలా చూస్తామని అన్నారు. ఆయన వెంట గ్రామస్తులు తూము రాజేశ్వర్ కిని శంకర్ మహేష్ సాయినాథ్ కుటంబ సభ్యులు తదితరులున్నారు.

## ఆధార్ సెంటర్ పర్యవేక్షణ

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర యు.ఐ.డి.ఎ.ఐ ఆఫిస్ హైదరాబాద్ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ చంద్ర ఈరోజు ఆదిలాబాద్ లో గల కలెక్టరేట్ లోని ఆధార్ సెంటర్ మరియు ఈ సేవా ఆధార్ సెంటర్‌ను తనిఖీ చేసి ఆధర్ ఎన్రోల్మెంట్ కి గల డీటెయిల్స్ మరియు రికార్డ్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. తనిఖీలో ఈ.డి.యం. రవి బండివార్, మీసేవ ఫ్రాంచైజీ ఓనర్ తన్వీర్, జోగు సాగర్, స్వాగత, దయాకర్, శేషగిరి తదితరులు ఉన్నారు.

# గిరిజన మహిళలకు ఐటీడీఏ ప్రోత్సాహం

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఉట్నూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
పీఎం జన్‌మన్ యోజన పథకంపై గురువారం ఉట్నూర్ ఐటిడిఎ పిఓ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సంబంధిత ఆయా శాఖల అధికారులతో కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉట్నూర్ ఐటిడిఎ పిఓ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం జన్మన్ యోజన) పథకం ప్రవేశపెట్టిందని ఈ పథకం మారుమూల ప్రాంతాల పీవీటీజీలను గుర్తించి సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించే దిశగా ప్రారంభించడం జరిగిందనీ , 2023-24 నుంచి 2025-26 వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఆరోగ్య పరిరక్షణ, నిరంతర నీటి సౌకర్యం, ప్రతి ఇంటికీ విద్యుత్, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, మల్టీపర్పస్ కేంద్రాలు, సోలార్ వీధి దీపాలు, మొబైల్ టవర్లు, ఒకేషనల్ విద్యా కేంద్రాలు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు విద్యుత్, సోలార్, వైద్య, కొత్త అంగన్వాడి భవనాల మంజూరు, రహదారులు, హౌసింగ్, విద్యుత్, తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 22 మల్టీ పర్పస్ సెంటర్లు మంజూరు కాగా అందులో 4 మల్టీ పర్పస్ సెంటర్లు పూర్తి చేయడం జరిగిందని పూర్తయిన సెంటర్లలో అంగన్వాడి కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దంచేసి పంపాలని, అలాగే 197 హ్యాబిటెశన్‌లలో 90 హ్యాబిటెశన్ సోలార్ పవర్‌కు సంబంధించి క్వాలిటీ పారమీటర్‌లను ఉపయోగించి ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ఇప్పటివరకు కరెంట్ సరఫరా లేని హ్యాబిటేశన్స్ ఏమైన ఉంటే సర్వే చేసి నివేదికలు పంపాలని ఆన్నారు. సంబంధిత శాఖల వారీగా 15 రోజుల్లో తమ నివేదికలను పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, సంబంధిత ఆట శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు సేకరణను ప్రారంభించాలి

### టిఏజిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోడసం శంభు



**నిర్మల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
అడవిని నమ్ముకుని బ్రతికే గిరిజన కుటుంబాలకు జీవనాధారమైన తునికాకు సేకరణను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంభు డిమాండ్ చేశారు.గతంలో డిసెంబర్, జనవరి మాసాల్లోనే ఆటవిశాఖ టెండర్ ప్రక్రియను పూర్తి చేసి కొమ్మ కొట్టుడు ప్రారంభించేదని ఆయన చెప్పారు.అయితే ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసం పూర్తి అవుతున్నప్పటికీ ఆటవి శాఖ ఇంతవరకు టెండర్ ప్రక్రియ చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేలాదిమంది పేద గిరిజన కార్మికులు తమ కొంత గిట్టుబాటుకు దూరమవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.తక్షణం టెండర్ ప్రక్రియను పూర్తి చేసి ఆటవిశాఖ స్వయంగా తునికాకు సేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పది రోజుల్లోగా ప్రూవ్నింగ్ పనులు ప్రారంభించాలని లేనట్లయితే కార్మికులు, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేయాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## శానిటరీ నాప్కిన్స్ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్





**ఉట్నూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ ఐటిడిఎ ఆద్వర్యంలో గురువారం ఓల్డ్ కోర్ట్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన శానిటరీ నాప్కిన్స్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఉట్నూరు ప్రాజెక్టు అధికారిణి గిరిజన మహిళలచే నాగోబా జాయింటు లయాబిలిటి గ్రూపు, ఉట్నూరు ద్వారా సానిటరీ నాప్కిన్ మేకింగ్ యూనిట్ విలువ పన్నెండు లక్షల రూపాయలు విలువగల మిషన్‌ను జిల్లా కలెక్టర్‌తో కలసి ప్రారంభించారు.



## ఎడ్‌బిడ్ మల్లన్న దేవుని జాతర

**ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే - మల్లన్నకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించిన ఎమ్మెల్యే రామారావు**





**ముథోల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ఎడ్‌బిడ్ మల్లన్న దేవుని జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని పూజలు నిర్వహించారు. మల్లన్న దేవుని చెంతకు నిలువెత్తు బంగారాన్ని తీసుకెళ్లి మల్లన్న దేవునికి సమర్పించారు. దేవుని చెంత తులాభారం వేసి, మొక్కులు మొక్కుకున్నారు. వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆ మల్లన్నను మొక్కుకున్నట్లు చెప్పారు. కోరిన కోరికలు తీర్చే మల్లన్న చెంతకు రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి నర్స గౌడ్ సతీష్ రెడ్డి, విట్టల్ రావు, పోతన్న నాయకులున్నారు.

## జేఈఈ ఫలితాలలో సీఓఈ విద్యార్థుల ప్రతిభ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సెలెన్సీ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపారు. మొత్తం 39 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 12 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దుట శ్రీధర్ తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# బాలవికాస్ ఆధ్వర్యంలో నీటి శుద్ధీకరణ ప్లాంట్ ఏర్పాటు

## నీటి శుద్ధీకరణ ప్లాంట్, గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
అదిలాబాద్ జిల్లా యాపల్ గూడ ప్రాథమిక పాఠశాలలో బాల వికాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ ప్లాంట్, గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి ప్రారంభించారు. గురువారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా యాపల్ గూడా ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నీటి శుద్ధీకరణ, చిన్నారుల కొరకు గ్రంథాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడుతూ యపల్ గూడా ప్రాథమిక పాఠశాల జిల్లాలో బెస్ట్ పాఠశాల అని అభినందించారు. పాఠశాలలో అన్ని మౌలిక వసతుల కల్పనలో, విద్యార్థుల ప్రతిభాపాటవాలలో ముందుందని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో రెండు కార్యక్రమాలు ప్రారంభించుకోవడం జరిగిందనీ, ఒకటి బాలవికాస్ ఆధ్వర్యంలో నీటి శుద్ధీకరణ ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నామని దీనితో మంచినీటి సౌకర్యానికి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని మంచి ప్రతిభా పాటవాలు కనబరిచేందుకు గ్రంథాలయం, రీడింగ్ రూంను ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులే






కాకుండా తల్లిదండ్రులు కూడా గ్రంథాలయంలో ఉన్న బుక్స్ ఉపయోగించుకోవాలని చదవడంలో కొలమానం అంటూ ఏమీలేదని అది ఒక నిరంతర ప్రక్రియ అన్నారు. విద్యాశాఖ కమీషన్ ఛైర్మెన్ ఈ పాఠశాలను సందర్శించి తెలంగాణా లోనే బెస్ట్ పాఠశాల అని అభినందించారని గుర్తు చేశారు. విద్యార్థులు ఇంగ్లీష్, తెలుగు బాగా మాట్లాడుతున్నారని ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రుల పాత్ర చాలా ఉందని, ఈ పాఠశాలకు 13 గ్రామాల నుండి విద్యార్థులు వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఆలయ హుండీ ఆదాయం రూ.1.08 కోట్లు



**ముథోల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
బాసర అమ్మవారి ఆలయంలో ఉన్న హుండీలను గురువారం లెక్కించారు. అందులో రూ.1,08,25,110 కోట్ల నగదు, 78గ్రాముల మిశ్రమ బంగారం, 04 కిలోల 800 గ్రాముల మిశ్రమవెండి, 36విదేశీ కరెన్సీ లభించాయి. ఈ ఆదాయం 79 రోజుల్లో సమకూరినట్లు ఆలయాధికారులు చెప్పారు.. కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి ఈఓ సుధాకర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా దేవదాయశాఖ సహాయ కమిషనర్ నవీన్కుమార్, ఆలయవ్యవస్థాపక ధర్మకర్త శరత్ పాటక్, ఏఈవో సుదర్శన్ గౌడ్, వాగ్దేవి సోసైటీ సభ్యులు, రాజన్న సిరిసిల్లా జిల్లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లు ప్రారంభం

**గుడిహత్నూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
గుడిహత్నూర్ మండల కేంద్రంలో గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిధులతో ఏర్పాటు చేసిన 10 హైమస్ట్ లైట్లను బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. గ్రామస్తులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



# సీసీఐ కొనుగోళ్లలో అవినీతి జరగడం దారుణం

## కలెక్టర్ దృష్టి సారించి విచారణ జరపాలి - మాజీమంత్రి జోగురామన్న




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
సీసీఐ పత్తి కొనుగోళ్లలో గతంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి జరగడం దారుణమని, ఈ విషయంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరపాలని మాజీమంత్రి జోగురామన్న డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ ఏడాది ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో దాదాపు 25 లక్షల క్వింటాళ్ల పత్తిని సీసీఐ కొనుగోలు చేసిందన్నారు. కొనుగోళ్లలో భారీగా అవినీతి జరగడం, మార్కెట్ సెక్రెటరీ ని సస్పెండ్ చేసే పరిస్థితికి కారణమెంటని ప్రశ్నించారు. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు పత్తికొండలో రాత్రికి రాత్రి విధించిన కూడు గోన కొనుగోల విధానం కొనుగోళ్ల అవినీతికి తెరలైపోయిందని అనుమానాలు తావిస్తున్నాయన్నారు. కొనుగోల విషయం లో కనీస శ్రద్ధ చూపలేదని, అధికారులతో కనీసం ఒక్క సమీక్ష సమావేశాన్ని సైతం నిర్వహించలేదన్నారు. గత పదేళ్లలో ఇంతకంటే భారీ ఎత్తున కొనుగోళు జరిగినా.. ఎటువంటి అవినీతి ఆరోపణలు రాలేదని గుర్తు చేశారు. పక్క జిల్లాలు, రాష్ట్రాల నుండి పత్తిని తీసుకువచ్చి కౌలు రైతుల పేరిట విక్రయించారని, ఇందులో అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సీసీఐలో జరిగిన అవినీతిపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో విజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, గోవర్ధన్, దమ్మాపాల్, కొండ గణేష్, బట్టు సతీష్, అప్కామ్ గంగయ్య, దాసరి రమేష్, బుట్టి శివకుమార్, దేవిదాస్, తిరుపతి, నవతే శ్రీనివాస్, ఉగ్గే విట్టల్, కలిమ్ పాల్గొన్నారు.

# 3 స్థానాలు.. 90 మంది అభ్యర్థులు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఎట్టకేలకు ముగిసింది. మొత్తం మూడు స్థానాలకు గాను 90 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. సోమవారంతో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియగా.. గురువారం విత్ డ్రా గడువు పూర్తయింది. దీంతో కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల స్థానం నుంచి 12 మంది విత్ డ్రా చేసుకోగా.. 56 మంది పోటీలో నిలిచారు. అలాగే.. టీచర్ల స్థానానికి ఒకరు విత్ డ్రా చేసుకోగా.. 15 మంది పోటీపడుతున్నారు. ఇక వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ముగ్గురు విత్ డ్రా చేసుకున్నారు. ఈ స్థానానికి 19 మంది పోటీ పడుతున్నారు.

**ఉధృతం కానున్న పోరు..**
ఎట్టకేలకు నామినేషన్ల ఘట్టం ముగియడంతో బరిలో నిలిచిన అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు రెడీ అయ్యారు. ఇప్పటికే తమ జిల్లాల పరిధిలోని ఓటర్లను కలుసుకున్న అభ్యర్థులు.. మరోసారి వారిని ప్రసన్నం చేసుకునేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. అంతేకాకుండా.. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రచారానికి కీలక నేతలను ఆహ్వానించి తమ సత్తాచాటాలని చూస్తున్నారు. ఎలా అయినా గెలవాలనే లక్ష్యంతో ఆయా పార్టీలు సైతం ఈ ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకున్నాయి. ఉన్న కాస్త సమయాన్ని మరింత సద్వినియోగం చేసుకునే దిశగా పావులు కదుపుతున్నాయి. అలాగే.. పార్లమెంట్ సమావేశాలు ముగియడం, స్థానిక ఎన్నికలు సైతం వాయిదా పడడంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మరింత జోరం దుకోనుంది. రాష్ట్ర స్థాయి నాయకులంతా ఎన్నికలు ఉన్న జిల్లాల్లో మకాం వేసి తమ అభ్యర్థుల తరపున ప్రచారం చేసేందుకు సిద్ధమయ్యారు.

## బార్ రెస్టారెంట్ దాడి కేసులో మరో ముగ్గురు అరెస్టు

### బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ వెల్లడి



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాల్ టిక్స్‌లో బార్ అండ్ రెస్టారెంట్లో జరిగిన గొడవలో మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఈ ఘటనలో ఇంతకు పూర్వం ముగ్గురిని అరెస్టు చేశారు. బార్ గొడవలో పాల్గొన్న వ్యక్తుల సంఖ్య ఆరుకు చేరింది. బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 7న బెల్లంపల్లి బార్‌లో తాండూర్‌కు చెందిన బండారి వంశీ అనే వ్యక్తి పై బీర్ సీసాలతో కొట్టి మూకుమ్మడిగా దాడి చేసిన విషయం తెలిసిందే. కాగా ఈ సంఘటనలో బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో కన్నాల బస్తీకి కోట సాశీల్, శాంతిఖనికి చెందిన కాలం నవీన్, రైల్వే స్టేషన్ ఏరియాకు చెందిన చింతం సాయి కుమార్ లను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

# ఎడ్‌బిడ్ తండాలోసమ్మక్క -సారలమ్మ జాతర

**ముథోల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్ తండాలో గ్రామంలో సమ్మక్క- సారలమ్మల జాతర ఘనంగా కొనసాగింది. వన దేవతలకు భక్తి శ్రద్ధలతో మొక్కలు తీర్చుకున్నారు. గురువారం సరలమ్మ గద్దెపైకి చేరుకోని భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా సమ్మక్క - సారలమ్మ మొక్కులను తీర్చుకొని నిలు వెత్తు బంగారం (బెల్లం) ఓడి బియ్యం, మేకలు, కోళ్లతో భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. జాతరలో భక్తులు ఆలయానికి అధిక సం ఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా దేవా దాయ స్థా పకులు రేణుకమ్మబోనాల ను సమర్పించి దేవాలయ ధర్మకర్త జాదవ్ సతీష్ కుమార్ అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ ధర్మకర్త రేణుకమ్మ మాట్లా డుతూ సమ్మక్క సారల మ్మ జాతర కు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నార న్నారు. భక్తులు, కోరుకున్న కోరికలను అమ్మవారు తీరుస్తారన్నారు.



# మేధావి వర్గమా..జర ఆలోచించు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై .అశోక్ కుమార్



**నిర్మల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ఉద్యమాలను పాతర పెట్టి పైరవీల పంథా ఎంచుకున్న బహురూపులు తమనంటే తమను ఎమ్మెల్సీగా గెలిపించాలంటూ మేధావి వర్గానికి కన్ఫ్యూజ్ చేస్తున్నారు.ఉద్యమాలతో సంబంధం లేని వారు డబ్బు సంచులతో, వక్ర మార్గాలలో, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి రాత్రింబవళ్లు మేధావివర్గ ఓటరు మహాశయులను మచ్చిక చేసుకునేందుకు తిరుగుతున్నారు. ఇందులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రైవేట్ పాఠశాలల యజమానులు సైతం బరిలో దిగారు.ఇది వరకే ఐదు సంవత్సరాలు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే ఉపాధ్యాయ లోకానికి ఏం ఒరుగపెట్టారని మళ్లీ దేహి అంటూ వస్తున్నారు. ఇలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ, నిజాయితీ, నిబద్ధతకు మారుపేరుగా నిలిచే తనను యూనియన్లు,జండాలు, ఎజెండాలకు ప్రక్కన పెట్టి ఆత్మ ప్రబోధానుసారం ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి కరీంనగర్-మెదక్ -అదిలాబాద్-నిజామాబాద్ ఉపాధ్యాయ శాసన మండలి ఎమ్మెల్సీగా గెలిపించాలని టిపిటిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై .అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు. విద్యా రంగ సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న తనను గెలిపిస్తే ఉపాధ్యాయ, అధ్యాపకుల గొంతుక నవుతానని అన్నారు.గురువారం ప్రచారంలో భాగంగా నిర్మల్ కు చేరుకున్న అశోక్ కుమార్ స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయ,విద్యారంగా సమస్యలపై స్పష్టమైన అవగాహన అనుభవం తనకు ఉందని అశోక్ కుమార్ చెప్పారు. స్వార్ధ ప్రయోజనాల కోసం ఉద్యమాలను తాకట్టుపెట్టి పైరవీలతో పబ్బం గడుపుకునేందుకు ముందుకు వచ్చే వారికి మేధావివర్గం ఆలోచించి కర్రు కాల్చి వాత పెట్టాలని అన్నారు. తనను గెలిపిస్తే సిపిఎస్ రద్దు చేయించి ఓపిఎస్ పునరుద్ధరణ చేయిస్తానని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలం వేతనం ఇప్పిస్తానని, కనీస వేతన అమలు చేయించేందుకు, పెండింగ్లో ఉన్న 4 వేల కోట్ల బకాయిలు,పదవీ విరమణ పొందిన వారి పెన్షనరీ బెనిఫిట్స్ ఇప్పించేందుకు శాయ శక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా అశోక్ కుమార్ హామీ ఇచ్చారు.మంచి ఫిట్మెంట్తో పిఆర్సి ఇప్పిస్తానన్నారు.గురుకుల పాఠశాలల సమయసారిణిని మార్పిడి చేయిస్తామని అన్నారు.ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలు చేసి 57 జీవో ప్రకారం నెలవారి ప్రమోషన్స్ ఇప్పించేందుకు పూర్తి ప్రయత్నం చేస్తానన్నారు. అర్హత ఉన్న ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా ,డిప్యూటీ డివోలుగా, డైట్ లెక్చరర్ల ప్రమోషన్ ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇప్పించేందుకు పూర్తి ప్రయత్నం చేస్తానని అన్నారు.ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో నిరంతరం పోరాడుతానని ప్రతినబూనారు.తనకు వ్యక్తిగతంగా ఎలాంటి వ్యాపారాలు లేవని కేవలం ఉపాధ్యాయ సంక్షేమమే పరమావధిగా పనిచేస్తానని తెలిపారు.ఈనెల 27న జరిగే శాసనమండలి ఎన్నికల్లో మేధావి వర్గం తమ అమూల్యమైన ఓటును తనకు వేసి ఆశీర్వదించాలని కోరారు.ఈ సమావేశంలో టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి విజయకుమార్, టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దాసరి శంకర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట అశోక్ ,నాయకులు చల్లా గోవర్ధన్ రావు,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేయాలి

**ఉట్నూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాటాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోకవర్గ ఇన్‌చార్జీ జాన్సన్ నాయక్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్ ఏరియాలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్ రావ్, మాజీ జెడ్పీటీసీ రాథోడ్ చారులత లతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలంతా సమష్టి కృషితో ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన



**నార్నూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను గురువారం టీం అబ్జర్వర్ రవి ప్రసాద్ సందర్శించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులు ఇంటర్నల్ మార్కులను పరిశీలించారు. వార్షిక పరీక్షలో అత్యధిక మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపాల్, రాథోడ్ మోహన్, ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విట్టల్, పీడీ ఆడే విశ్వనాథ్, పవార్ అనిత, రాజేశ్వర్, నిలయ, వసంతరావు, శంకర్ తదితరులున్నారు.

# ఎంపీడీఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల సమావేశం

**కడెం, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కడెం ఎంపీడీఓ అరుణ వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల గురించి ఏదైనా సమస్యలు ఉంటే 15 లోపు సమస్యలని తమ ద్రుష్టికి తీసుకరావాలని ఎంపీడీఓ కోరారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్ల జీవన్ రెడ్డి బీజేపీ నాయకులు గట్ల నల్లగొండ బిఎస్పి నాయకులు జోసెఫ్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ముడికే మల్లేష్ యాదవ్ నాయకులు బొడ్డు గంగన్న రమేష్ యాదగిరి సత్యం రాజన్న కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్పొరేట్ శక్తుల్ని ఓడించాలి



**నిర్మల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ఫిబ్రవరి 27న జరగనున్న శాసనమండలి ఎన్నికలలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రైవేట్ వ్యాపారులు డబ్బులతో ప్రలోభాలు పెట్టి ఈ ఎన్నికను గెల వాలని ఆశపడుతున్నారని అలాంటి కార్పొరేట్ వ్యక్తులను ఉద్యోగ సంఘాల ఓడించాలని అభ్యర్థి తిరుమల్ రెడ్డి ఇన్నారెడ్డి పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడే వారిని ఉపాధ్యాయ సమస్యలను తెలిసిన వా రిని, వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేసే వారిని గెలిపిస్తారన్నారు. నిర్మల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉపాధ్యాయ సంఘాలలో పనిచేస్తూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధనకై కృషి చేశానని, సిపిఎస్ రద్దు ప్రధాన ధ్యేయంగా మరియు ఇతర పెండింగ్ సమస్యలైనటు వంటి ఏకీకృత సర్వీసు రూల్స్, నగదు రహిత వైద్య కార్డులు, పెండింగ్ నిధులు విడుదల, మంచి పిఆర్సి, కేజీ టీవీలలో పనిచేస్తున్న సి.ఆర్.టి., పి.జి.సి.ఆర్.టిలకు, ఎస్ఓలకు రెగ్యులర్ స్కేలు కోసం కృషి చేస్తానన్నారు. మోడల్, గురుకుల ఉపాధ్యాయ అధ్యాపకులకు 010 పద్దు వేతనాలు మొదలగు సమస్యల సాధనకు రాజీలేని ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చారు.

# దేశీదారు బాటిళ్ల స్వాధీనం

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో దేశీదారు విక్రయాలను నిర్మూలించేందుకు ఆదిలాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. గురువారం జైనథ్ మండలంలోని గ్రామాలలో నిర్వహించిన ఈ దాడులలో పార్టీ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద 48 దేశిదారు బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ విజేందర్ తెలిపారు. ఇందులో భాగంగా పట్టుబడిన వ్యక్తి వద్ద మోటార్ సైకిల్ టీవీఎస్ ఎక్సెల్ ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతకుముందు చేనేత మండలం లోని పెండల్వాడా, లేఖర్ వాడ, గిమ్మ, కౌట, సాంగ్వి పార్టీ రాంపూర్ గ్రామాలలో ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. సిఐ విజయేందర్ మాట్లా డుతూ ఆదిలాబాద్ లో అక్రమంగా దేశ దారుణం విక్ర యించిన మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి తెలం లో తమ ప్రాంతాలకు తరలించిన ఆ వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# దాడి కేసులో ఒకరి అరెస్ట్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం తాళ్ల గురజాలలో ఓ వ్యక్తిపై దాడి చేసిన కేసులో ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు. తాళ్ల గురజాల ఎస్సై సిహెచ్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. తల్ల గురజాల పెట్రోల్ బంకు వద్ద ఈ నెల 6 వ తేదీ రాత్రి తాల్లగురిజాల నయరా పెట్రోల్ బంక్ దగ్గరా జరిగిన గొడవ కేసులో బట్వాన్ పల్లి కి చెందిన రత్నం సోము, జాడి సాగర్ లు కలిసి గుడిసెల శివకుమార్‌ను కర్రలతో దాడి చేసి గాయపరిచారు. ఈ సంఘటనలో శివకుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో శివకు మార్ సాదిక్ కు సపోర్ట్ చేస్తుండని సోము, సాగర్ శివ పైన కోపం పెం చుకొని అతన్ని ఎట్లైనా కొట్టాలని నిర్ణయిం చుకున్నారు. పథకం ప్రకారం పెట్రోల్ బంక్ దగ్గర శివని గమనించి నిందితులిద్దరూ కర్రలతో దాడి చేశారు. సోమును అదుపులోకి తీసుకొని ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి మేజిస్ట్రేట్ బెల్లంపల్లి ముందు రిమాండ్ కోసం ప్రొడ్యూస్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# రబీ సాగు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేయాలి

**భీమిని, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
రబీ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని సురేఖ అన్నారు. గురువారం భీమిని మండలంలోని వాడాల గ్రామంలో రబీ సీజన్ రైతులు సాగు చేస్తున్న పంటల ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో పంటల వివరా లను నమోదు చేసుకోవడం ద్వారా రైతులు పంటను అమ్మేటప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందన్నారు. ప్రభుత్వం రైతులకు కల్పించే పంట బీమా పథకాలు వర్తించే విధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జి .వినోద్ కుమార్, రైతులు కామెర విట్టల్, ఎస్.కె.సలీం, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### శైవ క్షేత్రాలకు ప్రత్యేక

# బస్సులను నడుపుతాం

## నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి

**నిర్మల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
మహా శివరాత్రి సందర్భంగా నిర్మల్ డిపో పరిధిలోని ప్రముఖ శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు డిపోమేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. గురువారం ఆమె తన కార్యాలయంలో డిపో సంబంధిత కంట్రోలర్‌లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. నిర్మల్ డిపో పరిధిలోని కదిలే పాప హరేశ్వర్, బూర్గుపల్లి, కాల్వలతో పాటు ఇతర శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపనున్నామన్నారు. భక్తులకు ఇబ్బంది కలుగ కుండా రద్దీకి అనుగుణంగా అన్ని పుణ్య క్షేత్రాలకు అవసరమయిన బస్సులు తిప్పాలని ఆదేశించారు. అందరూ సమిష్టి కృషితో పనిచేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తులను తమ గమ్యస్థానాలకు చేరవేయాలన్నారు. బస్సులు ఎలాంటి బ్రేక్ డౌన్‌కు గురికాకుండా చూసుకోవాలన్నారు. అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్ కంట్రోలర్లు, పాల్గొన్నారు.

# తునికాకు సేకరణ ఇంకెప్పుడు..?

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వ్యవసాయం తర్వాత ప్రధాన ఉపాధి తునికాకు సేకరణ.. జిల్లాలో విస్తారంగా అడవులు ఉండటంతో వేసవిలో గిరిజనులు, గిరిజనేతరులు దీని. ద్వారా ఉపాధి పొందుతున్నారు. అయితే ఈ ఏడాది తునికాకు సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదు. అటవీశాఖ కూడా ఆ దిశగా కసరత్తు ప్రారంభించకపోవడంతో కూలీలు, గుత్తేదార్లు ఆందోళన చెందుతున్నారు. దీంతో గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. ఇంకా టెండర్ దశలోనే ఉండడంతో ఆకు సేకరణ ప్రారంభంపై అయోమయమే కనిపిస్తుంది. జిల్లాలో అటవీ ప్రాంతం 1706.89 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగి ఉంది. జిల్లాలోని ఆదిలాబాద్, ఇచ్చోడ, ఉట్నూర్ సబ్ డివిజన్‌లలో ఆకు సేకరణను ప్రారంభించాల్సి ఉంది. ఇప్పటికి కొన్ని యూనిట్లలో కొమ్మకొట్టడం(చాక్‌తరస్) ప్రక్రియను మొదలు పెట్టనే లేదు. అయితే ఇప్పటికీ ఆకు సేకరణ ప్రక్రియను ప్రారంభించక పోవడంతో కూలీల ఉపాధిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆశించిన స్థాయిలో యూనిట్లు అమ్ముడు పోకపోవడంతో ఆలస్యమయ్యే అవకాశం ఉంది.

- తునికాకు సేకరణపై అధికారుల నిర్లక్ష్యం
- ఇప్పటికీ ప్రారంభంకాని ప్రక్రియ
- గతేడాది చెల్లింపుల్లో కూడా తీవ్ర జాప్యం
- గుత్తేదార్లు, కూలీల్లో ఆందోళన
- కట్ల ధర పెంచినా కనిపించని ప్రయోజనం
- జనవరిలోనే పనులు పూర్తి చేయాల్సి ఉంది..
- జిల్లావ్యాప్తంగా 1706.89 చదరపు కి.మీ. విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న అటవీ ప్రాంతం
- గత ఏడాది చెల్లింపుల్లోనూ తీవ్ర జాప్యం..

**మొదలుకాని ప్రక్రియ...**
తునికాకు సేకరణలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే కసరత్తు ప్రారంభించాల్సి ఉంటుంది. ఏటా జనవరిలో కల్లాల నిర్వహణకు టెండ ర్ల ప్రక్రియ పూర్తి చేస్తారు. అనంతరం కొత్త చిగురు వచ్చేందుకు కొమ్మ కొట్టడం వంటి పనులు నిర్వహించాలి. ఇదంతా జనవరిలోనే పూర్తి చేయాల్సి ఉంటుందని కూలీలు చెబుతున్నారు. కానీ నేటివరకు ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ ప్రారంభించలేదు. ఏటా అటవీ ప్రాంతాలను ఆనుకుని ఉన్న గ్రామాల్లో ప్రధానంగా ఆదివాసీ గిరిజనులు తునికాకు సేకరణ ద్వారా ఉపాధి పొందుతున్నారు. జిల్లాకు ఆనుకుని ఉన్న మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో కట్టకు రూ.9 నుంచి రూ.13 వరకు ప్రాంతాలను అనుసరించి చెల్లిస్తున్నారు. స్థానికంగా మాత్రం కట్టకు రూ.3 నుంచి రూ.6 వరకు మాత్రమే కూలీలకు అందుతుంది. వేసవిలో ఉపాధి అందించే తునికాకు సేకరణ పనులు త్వరగా ప్రారంభించాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**గతేడాది చెల్లింపులు పెండింగ్..**
గతేడాది తునికాకు సేకరణలో అధికారుల వైఫల్యంతో చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. తునికాకు సేకరణ నుంచి నమోదు వరకు అంతా అటవీశాఖ పర్యవేక్షణలో నిర్వహిస్తారు. తునికాకు సేకరించిన కూలీల నుంచి కట్టలు రోజువారీగా సేకరించి వివరాలు నమోదు చేస్తారు. కూలీల సంఖ్య, తునికాకు కట్టలు బేరీజు వేసుకుని లెక్క నిర్వహిస్తారు. ఈ వివరాలను ఎస్టీవో ఎఫ్‌ఎస్‌ఎకు నివేదిస్తారు. జాబితాను ఎఫ్తారోకు అందించగా రేంజ్ అధికారి యూనిట్ల వారీగా వివరాలను ఉన్నతాధికారులకు అందిస్తారు. ఈ విధానం పూర్తిగా ఆన్లైన్లో కొనసాగుతుంది. ఉమ్మడి జిల్లాలోని కాగజ్‌నగర్ డివిజన్లో



20,600 స్టాండర్డ్ బ్యాగుల తునికాకు లక్ష్యం నిర్దేశించగా రెండు యూనిట్లలో సేకరణ చేయలేదు. ఈ కారణంగా లక్ష్యాన్ని 17,700 బ్యాగులకు తగ్గించా రు. 14,352 బ్యాగుల తునికాకు మాత్రమే సేకరించారు. వీటికి రూ.4.30 కోట్ల నగదును కూలీలకు చెల్లించాల్సి ఉంది. అయితే ఇప్పటికీ పూర్తిస్థాయిలో చెల్లింపులు జరగకపోవడం గమనార్హం. ఈ ఏడాది సేకరించాల్సిన తునికాకు లక్ష్యం సైతం అధికారులు, ప్రభుత్వం నిర్ణయించలేదని తెలుస్తోంది.

**టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే ప్రారంభిస్తాం..**
తునికాకు సేకరణపై ఎలాంటి ఆందోళన వద్దు. రాష్ట్ర వ్యాప్తంగా తునికాకు సేకరించే అన్ని జిల్లాల్లో ప్రక్రియ ఒకే సారి నిర్వహిస్తారు. ఇంకా టెండర్ల ప్రక్రియ పూర్తి కాలేదు. కొమ్మకొట్టడం అనేది టెండర్ల అనంతరమే ఉంటుంది. తునికాకు సేకరణకు విరుద్ధంగా మా కార్యాలయం నుంచి ఎలాంటి నివేదిక ఇవ్వలేదు. త్వరలో ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. టెండర్ల అనంతరం స్థానికంగా గుత్తేదార్లతో ఒప్పందం చేసుకుని, అన్నిరకాల అనుమతులు ఇస్తాం.

**– సుశాంత్ బొగాడె, ఎఫ్‌వో, కాగజ్‌నగర్**



## నాణేలు బయటపడ్డ స్థలాన్ని పరిశీలించిన అధికారులు

**ముథోల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ముథోల్‌లోని బట్టి గల్లీకి చెందిన లూటే మారుతి నూతన ఇంటి నిర్మాణం కోసం ఇటీవల పునాది పనులు కూలీలతో తవ్వుతుండగా ఒక మట్టి కుండలో 92 నాణేలు బయట పడ్డ విషయం తెలిసిందే. కాగా గురువారం ఆర్డీఓ కోమల్ రెడ్డి, పురావస్తు శాఖ అధికారులు సాగర్, రవితేజ నాణేలు బయట పడ్డ స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ నాణేలు మొగలుల కాలం నాటివని అభిప్రాయం వ్యక్తం చేశారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని అన్నారు.

## ఏఎస్పీ చిత్తరంజన్‌ను సన్మానించిన మండల ప్రెస్ క్లబ్ సభ్యులు



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
రెబ్బెన మండలం గంగాపూర్‌లో మూడు రోజులుగా జరిగిన శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసి జాతరను విజయవంతం చేయడంలో పోలీసుల పాత్ర కీలకమని రెబ్బెన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జగడం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్అన్నారు. గురువారం ఏఎస్పీ చిత్తరంజన్‌ను సన్మానించారు.

## బెల్ట్ షాపులో మద్యం పట్టివేత

**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో ఉన్న బెల్ట్ షాపులలో గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించగా 5628 రూపాయల విలువగల అక్రమ మద్యంను స్వాధీనం చేసుకొని, అక్రమ బెల్ట్ షాపు నడిపిస్తున్న యజమాని జైస్వాల్ పవన్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దుబ్బాక సునీల్ తెలిపారు.

## వివాహితను వేధించిన వ్యక్తి అరెస్టు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ఓ యువకుడిపై అట్రాసిటీ, లైంగికదాడి కేసు నమోదైన ఘటన జిల్లాలో చోటుచేసుకుంది. 1 టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఓ కాలనీకి చెందిన వివాహితను శాంతినగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ ఆసీఫ్ మూడు సంవత్సరాలుగా ప్రేమ పేరుతో వేధిస్తూ పెళ్లిచేసుకోమని వెంబడిస్తున్నాడు. అయితే ఆసీఫ్ ఆమెను ఇంట్లో నుండి బలవంతంగా తీసుకెళ్లి ఓ గదిలో బంధించాడు. ఆమెకు మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. ఆ సమయంలో తీసిన ప్రయివేటు విడియోలతో ఆమెను పెళ్లిచేసుకోమని బెదిరించాడు. పెళ్లి చేసుకోకుంటే వీడియోలు లీక్ చేస్తానని బెదిరించడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయిం చింది. ఈ మేరకు కేసు నమోదు చేసి ఆసిఫ్‌ను రిమాండ్‌కు తరలించారు.

## హీరా సుక్క జయంతి జయప్రదం చేయాలి

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
గోండిధర్మ గురువు హీరాసుక జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యేను ఆయన వాసంలో హీరాసుక జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 23న నిర్వహించే ఉత్సవాల పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

## కుష్టురహిత సమాజాన్ని నిర్మించాలి

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ కుష్టు వ్యాధిపై అవగాహన పెంపొందించుకొని కుష్టు రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా కుష్టు నివారణ అధికారి డాక్టర్ గజానన్ పిలుపునిచ్చారు. గురువారం కుష్టు నివారణ పక్షోత్సవాల ముగింపు సందర్భముగా పట్టణంలోని తాటిగూడా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గజానన్ మాట్లాడుతూ ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే ఎలాంటి అంగవైకల్యం కలగదు అన్నారు. శరీరంపై పాలిపోయిన రాగి రంగు, మొద్దు బారిన మచ్చలు ఉన్నట్లయితే కాళ్లు చేతులు తిమ్మిర్లు వస్తున్నట్లయితే కుష్టు వ్యాధిగా అనుమానించి సమీపంలోని వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఏండిటి చికిత్సతో ఏ దశలోనైనా కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుష్టు వ్యాధికి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అపోహ లను, భయాందోళనలు వీడి తమంత తాముగా పరీక్షలు చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారులు వామన్ రావు, రమేష్, సిఓ రణిత, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్త అరుణ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ మంచిర్యాల అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ



**మంచిర్యాల, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
బీజేపీ మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షుడిగా నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన మంచిర్యాల ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఆయనకు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర గౌడ్ కు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో ఉత్సవ మూర్తుల ఊరేగింపు

**తలమడుగు, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
తలమడుగు మండల కేంద్రంలోని లక్ష్మీవెంకటేశ్వర ఆలయంలో గురువారం పద్మావతి సమేత లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఉత్సవ మూర్తులను ఊరి ప్రధాన విధుల గుండా ఊరేగించడం జరిగింది. ఉదయమే నుండే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అందంగా ఆకర్షనీయంగా ముస్తాబు చేసిన ఉత్సవ విగ్రహాలను ఆలయం నుండి భక్తులు గ్రామస్తులు శోభయాత్రగా బయలు దేరి ప్రతి ఇంటిలోని మహిళకు బొట్టు పెట్టి పల్లకి ఊరేగింపు కోసం ఆహ్వా ణించడం జరిగింది నమో వెంకటేశాయ నమోనారా యణయ అనే నమస్మరణతో పుర విధులు మొత్తం మారుమ్రోగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేంటేశ్వర స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి పల్లకి ఊరేగింపుతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.. మహిళలు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపారు ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా బైక్‌లు ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలు

**ఇచ్చోడ, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ మండల కేంద్రంలో గురువారం ఎదురె దురుగా బైక్‌లు ఢీ కొని ఘోర రోడ్డు ప్రమాదం చోటుచే సుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం.. సిరికొండ మండలం లక్ష్మీపూర్ (బి)కి చెందిన సిడాం రోజా తన స్నేహితులతో కలిసి హెచ్ పి పెట్రోల్ బాంక్ వద్ద బండిలో పెట్రోల్ పోసుకొని ఇచ్చోడకు వ స్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన ద్విచక్ర వా హనం ఢీ కొని తీవ్ర గాయాలు పాలయ్యారు. స్థానికులు వారిని రిమ్స్ ఆస్పత్రికి 108లో తరలించారు.

## ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

**సిర్పూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
పంగిడి గ్రామంలో గురువారం 23వ శ్రీ పూలజీ బాబా ధ్యాన కేంద్ర వార్షికోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జి నాయకులు శ్యాం నాయక్ జెండా ఆవిష్కరణ పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ బాబా చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి నేడు ఎన్ని కుటుంబాలు బాబా చూపిన మార్గంలో నడుస్తూ చెడు వ్యసనాలకు దూరంగా జీవిస్తున్నారన్నారు.




## వాలెంటైన్స్ డేను నిషేధించాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
వాలంటైన్స్ డేను పురస్కరించుకొని వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ కీలక వ్యాఖ్యలు చేశాయి. వాలెంటైన్స్ డేను నిషేధించాలని, ప్రేమికుల దినోత్సవాన్ని అడ్డం పెట్టుకొని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం సరికాదన్నారు.

# ప్రేమ జీవనరాగం...

**ఈ రోజు కోసం అందమైన బహుమతులు, గులాబీ పువ్వులతో అందమైన గ్రీటింగ్ కార్డులతో దుకాణాలు ఆకర్షణీయంగా ముస్తాబవుతాయి ఈ రోజే ప్రకృతి మరింత అందంగా మారిపోతుంది. పువ్వులు, బహుమతులు, తమ అంతరంగాన్ని ఆవిష్కరించే పదాలతో ఉన్న గ్రీటింగ్ కార్డులను ప్రేమికులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఇలా చేయడం ఒక సంప్రదాయం కాకున్నా తమ ప్రేమను మరింత అందంగా ప్రకటించుకునే రోజిది. ప్రేమకి ఎవరెలాంటి పరిభాషలు చెప్పినా చివరికి అవసరమైంది ప్రేమ అనే విషయం అందరూ అంగీకరిస్తారు. ప్రేమికుల రోజుగా పిలువబడే వాలంటైన్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం**



ఈ రోజు కోసం అందమైన బహుమతులు, గులాబీ పువ్వులతో అందమైన గ్రీటింగ్ కార్డులతో దుకాణాలు ఆకర్షణీయంగా ముస్తాబవుతాయి ఈ రోజో ప్రకృతి మరింత అందంగా మారిపోతుంది. పువ్వులు, బహుమతులు, తమ అంతరంగాన్ని ఆవిష్కరించే పదాలతో ఉన్న గ్రీటింగ్ కార్డులను ప్రేమికులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఇలా చేయడం ఒక సంప్రదాయం కాకున్నఆ తమ ప్రేమను మరింత అందంగా ప్రకటించుకునే రోజిది. ప్రేమకి ఎవరెలాంటి పరిభాషలు చెప్పినా చివరికి అవసరమైంది. 'ప్రేమ' అనే విషయం అందరూ అంగీకరిస్తారు. ప్రేమికుల రోజుగా పిలువబడే వాలంటైన్స్‌డే నిజంగా స్త్రీ పురుషుల ప్రేమకు మాత్రమే సంబంధించినదా? కానే కాదు.. ఇది తిరస్కారం, మృత్యువు, క్రూరత్వానికి ముడిపడి ఉన్న పండుగ. క్రీ.శ 3వ శతాబ్ధంలో రోమ్ చక్రవర్తి గ్లాడియస్‌కి ఉన్న రాజ్యకాంక్ష కారణంగా తరచూ యుద్ధాలు జరిగేవి. అతని క్రూరత్వానికి జడిసి ప్రజలు సైన్యంలో చేరడానికి సుముఖంగా ఉండేవారు కాదు. దానికి కారణం పురుషులంతా ప్రేమలో పడి తమ ప్రియురాళ్లు, భార్యలను వదిలి ఉండలేక పోతున్నారని భావించిన గ్లాడియస్ తన రాజ్యంలో పెళ్లిళ్లనే రద్దు చేశాడు. ఆ రాజ్యంలో ఒక మత ప్రచారకుడు సెయింట్ వాలెంటైన్ మాత్రం చ క్రవర్తికి తెలియకుండా రహస్యంగా పెళ్లిళ్లు జరిపించేవాడు. అది తెలుసుకున్న చ క్రవర్తి అతడిని బంధించి ఉరిశిక్ష విధించాడు. జైలులో పరిచమైన జైలర్ కూతురిని ప్రేమించాడు. క్రీ.శ 269 సంవత్సరం, ఫిబ్రవరి 14న ఉరితీయబోయే ముందు తన ప్రేమ సంకేతంగా గ్రీటింగ్ కార్‌డు తయారుచేసి తన ప్రేమతో నీ వాలెంటైన్ అని సంతకం చేశాడనీ ప్రతీతి. ప్రేమను బతికించడానికి తన ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన వాలెంటైన్‌కి నివాళిగా ప్రపంచవ్యాప్తంగా ఒక తీపి గుర్తుగా, మధురస్మతిగా మిగిలిపోతుంది. మరపురాని బహుతులతో ఈ అపురూప క్షణాలను మరింత అందంగా మార్చుకుంటారు. న్యూ ఇయర్, క్రిస్మస్‌ల తర్వాత ప్రపంచమంతటా ప్రముఖంగా జరుపుకుంటారు. ప్రేమ తత్వాన్ని అందరికీ పంచే పవిత్రమైన ప్రేమికుల రోజున చిన్న బహుమతి గాని, గులాబీ కానీ, ఆత్మీయమైన మాటలతో ఉన్న గ్రీటింగ్ కార్డు కాని ఇచ్చి ప్రేమను వ్యక్తపరుచుకోవడం ప్రేమను గెలిపించడమే అవుతుంది. నేటి యువతలో ఈ ప్రేమ వెర్రి తలలు వేస్తోంది. కొద్దిపాటి పరిచయం తోనే ప్రేమించుకుంటున్నఆం అని తమ బంగారు భవిష్య త్తును నాశనం చేసుకుంటున్నారు. పబ్బులు, అశ్లీల నృత్యాలు, తాగుడు పార్టీలు అంటూ ఈ పండుగ ఉద్దేశ్యాన్ని మంటగలుపుతున్నారు. అందుకే కొన్న ఇమతతత్వ పార్టీలు ఈ ఈ ప్రేమికుల రోజు జరుపుకునే సం స్కృతి మనది కాదు అంటూ, ఇలాంటి వేడుకలు జరిగే చోట ఆందోళ నలు చేస్తున్నారఉ. ఈ రోజు ఎవరైనా జంట బయట కనపడిత వాళ్లిద్ద రికీ పెళ్లి చేయడమో, రాఖీ కట్టించడమో చేస్తఆమని బెదిరిస్తున్నారు. వాలెంటైన్ ఆత్మార్పణ సంకేతంగా ఆరంభమై వాలెంటైన్ డే విశ్వవ్యాప్తంగా ప్రేమ పరిమళాలు వెదజల్లే ప్రత్యేక రోజుగా నలిచిపోయింది.





## ప్రేమను ప్రేమించు ప్రేమకై...

**ప్రేమ.. రెండక్షరాలు.. ప్రేమ ఎంతో బలీయమైంది.. ప్రేమ విలువ ప్రేమించిన వారికే తెలుస్తుంది. ప్రేమ ఎందరితోనే ఎన్నో రకాలుగా ఆడుకుంటుంది. ప్రేమ సృష్టి ఉన్నంతవరకూ ఉంటుంది. ప్రేమకు మరణం లేదు.**

వేల సంవత్సరాలుగా ప్రేమికుల దినోత్సవం అభివృద్ధి చెందింది మరియు అభివృద్ధి చెందింది, సమాజంలో మారుతున్న ఆటుపోట్లకు మరియు నైతిక విలువలకు అనుగుణంగా మారింది. ఈ వేడుక యూరప్‌లోని మధ్యయుగ న్యాయస్థానాల నుండి ప్రేమ, ఆప్యాయత మరియు మర్యాదపూర్వక మర్యాదలను గౌరవించడానికి ఉద్దేశించబడింది. మొత్తంమీద, మీరు ఒంటరిగా ఉన్నా, సంబంధంలో ఉన్నా లేదా మధ్యలో ఎక్కడైనా ఉన్నా, ప్రేమికుల దినోత్సవం అంటే మనం ఎక్కువగా శ్రద్ధ వహించే మన చుట్టూ ఉన్న వారిని అభినందించడం. మీరు మీ భాగస్వామితో మంచి విందు కోసం బయటకు వెళ్లినా లేదా మీ సన్నిహిత స్నేహితుల కోసం భోజనం ఏర్పాటు చేసినా, మీ ప్రియమైనవారు నిజంగా దేనిపై మక్కువ కలిగి ఉన్నారో పరిగణించండి మరియు దానిని జరుపుకునే ఏదైనా చేయండి. అయితే, ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆలోచన మరియు కృషి యొక్క ప్రాముఖ్యతను గుర్తుంచుకోవడం. ఇప్పుడు మనం వాలెంటైన్స్ డే జరుపుకోవడానికి గల కారణం మీకు తెలుసు కాబట్టి, మీ జీవితంలోని ప్రేమ కోసం ప్రత్యేకంగా ఏదైనా ప్లాన్ చేసుకుందాం. ఇది ప్రేమ దినం, మరియు ప్రేమను కార్డులు, పువ్వులు, బహుమతులు మరియు కేక్‌లతో అందంగా వ్యక్తీకరించినప్పుడు పెరుగుతుంది. మీ భాగస్వామితో ఒక ప్రత్యేక రోజును ప్లాన్ చేసుకోండి మరియు వారి హృదయపూర్వక ప్రేమ మరియు ప్రశంసల చిహ్నాలతో వారిని ఆశ్చర్యపరచండి. ప్రేమతో నిండిన వాలెంటైన్స్ దేని మేము కోరుకుంటున్నాము.

**ప్రేమించే వారికి
ఏ భాష అవసరం లేదు..
ప్రేమికులకు మౌనమే ఒక భాష
ఒక్క మాట కూడా
మాట్లాడకుండా ఎన్నో ఊసులు
మాట్లాడుకుంటూనే ఉంటారు.
-ఆస్వో, ఆధ్యాత్మిక గురువు**





## ఊపందుకున్న గ్రిటింగ్ కార్డుల విక్రయాలు


శుక్రవారం నిర్వహించే వాలంటైన్స్‌డే కోసం జిల్లాలోని ప్రేమ జంటలు ఉవ్విళ్యూరు తున్నాయి... తమ ప్రేయసీ ప్రియులకు ప్రేమకానుకలు అందించేందుకు ఆరాట పడుతున్నారు.. దీనికోసం పట్టణాల్లో ప్రత్యేక దుకాణాలు వెలి శాయి.. హైదరాబాద్, ముంబైతదితర ప్రాంతాల నుంచి ప్రేమకానుకలను తీసుకొచ్చారు.. రూ.50మొదలు రూ.5000వరకు విలువచేసే కానుకలు అందుబాటులో ఉన్నాయి. జిల్లా కేంద్రంతో పాటు వివిధ పట్టణాల్లో వాలంటైన్స్ డే వ్యాపారం జోరుగా సాగనుంది. దీనికోసం వందలాది దుకాణాల్లో ప్రత్యేక గ్రీటింగ్ కార్డులు, అలంకరణ వస్తువులు, వాచీలు, రింగులు సిద్ధం చేశారు. వీటి ద్వారా సీజన్లల్లో జరిగే వ్యాపారానికంటే సుమారు 50 శాతం ఎక్కువగా ఉంటాయని వ్యాపారులు చెబుతున్నారు.

## దేహశుద్ధి చేస్తాం... ప్రేమికులకు ఏబీవీపీ హెచ్చరిక

పాశాత్య సంస్కృతికి ప్రతిరూపమైన వాలంటైన్స్ డేను బహిష్కరించాలని ఏబీవీపీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా శనివారం పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో కనిపించే ప్రేమికులకు దేహశుద్ధి చేస్తామని హెచ్చరించారు. భారతీయ సంస్కృతికి పూర్తి విరుద్ధమైన ప్రేమికుల రోజుకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలన్నారు. లేని పక్షంలో సినిమా థియేటర్లు, క్యాంటీన్లల్లో కనిపించే ప్రేమికులకు కౌన్సెలింగ్ చేస్తామని, వారి గురించి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తామని తెలిపారు. అవసరమైతే దేహశుద్ధి చేసి, అక్కడే వివాహాలు జరిపిస్తామని హెచ్చరించారు.

# రామ్‌గోపాల్ వర్మ శారీ టీజర్ విడుదల

టాలీవుడ్ విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ లేటెస్ట్ మూవీ 'శారీ'. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో,ఆర్జీవి–ఆర్వి ప్రొడక్షన్స్ పై ప్రముఖ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ నిర్మిస్తున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా నటించిన ఈ మూవీని పలు నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. కాగా ఈ చిత్రం పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో భాగంగా తాజాగా ఈ రోజు 'శారీ' సినిమాకు సంబంధించిన ట్రైలర్ విడుదల చేశారు. ట్రైలర్ ఉహించని విధంగా చాలా త్రిల్లింగ్ గా ఉంది. అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి బాగా చూపించారు. కొంత భయంగా కూడా ఉంది. ఇక దర్శక, నిర్మాత రామ్ గోపాల్ వర్మ 'సోషల్ మీడియాలో ఎవరెవరు ముక్కు మొహం తెలియని వాళ్ళతో పరిచయం పెంచుకుని, వాళ్ళ బ్యాక్ గ్రౌండ్ గాని, ఫోర్ గ్రౌండ్ గాని, ఏమి తెలియకుండా నమ్మేయడంతో, ఎదురయ్యే ప్రమాదాలు, భయంకర సంఘటనలు, మనం చాలా చాలా విన్నాం! చూసాం! ఇలాంటి నిజ జీవిత ఘటన ఆధారంగా తీసిన సినిమా ఈ 'శారీ' మూవీ' చెప్పారు. ఇక నిర్మాత రవిశంకర్ వర్మ మాట్లాడుతూ 'మా 'శారీ' చిత్రంలోని టీజర్, 'ఐ వాంట్ లవ్' అండ్ 'ఎగిరే గువ్వలాగా?' అనే రెండు లిరికల్ సాంగ్స్ విడుదల చేసాము. వాటికి సోషల్ మీడియాలో విశేష స్పందన లభించింది. ఈ రోజు ట్రైలర్ మాంగో మీడియా ద్వార తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో విడుదల చేసాము. సినిమా ఈ నెల 28న అన్ని భాషల్లో థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నాం తప్పక చూడండి' అంటూ తెలిపారు.






## నా ఎనర్జీ సరిపోతుంది..

### ఛావా ప్రీరిలీజ్ వేడుకల్లో రష్మిక

ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతోంది రష్మిక. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలను చేస్తూ తీరిక లేకుండా గడుపుతోంది. విక్కీ కౌశల్ కీలక పాత్రలో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందిన హిస్టారికల్ ఎపిక్ యాక్షన్ ఫిల్మ్ 'ఛావా' రష్మిక కథానాయిక. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కాలంలో ఆమెతో కలిసి నటించిన హీరోల గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'గొప్ప కథల్లో భాగమవడం నాకెంతో ఇష్టం. ఆ సినిమాను ప్రేక్షకులు చూసి, దాని గురించి మాట్లాడుతుంటే, మరింత సంతోషంగా ఉంటుంది. తన సహ నటుల గురించి మాట్లాడుతూ వారిపై ప్రశంసలు కురిపించింది. 'ఇటీవల నేను చేసిన సినిమాల్లోని కో–స్టార్స్ అందరూ ఎంతో మంచి వ్యక్తులు. స్నేహభావంతో, ఎదుటివారికి ఇబ్బంది కలగకుండా వ్యవహరిస్తారు. ముఖ్యంగా అల్లు అర్జున్ సర్‌తో నా ఎనర్జీ పర్‌ఫెక్ట్‌గా మ్యాచ్ అవుతుంది. ఆయనతో నటించడం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక రణ్‌బీర్‌కు నాకూ నాన్సెన్స్ నచ్చదు. కేవలం పాత్రల గురించి తప్ప ఇతర విషయాలేవీ మాట్లాడుకోం. అంతా ప్రొఫెషనల్‌గా ఉంటాం. చివరిగా విక్కీ కౌశల్ అద్భుతమైన వ్యక్తి. ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. వాళ్లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది' అంటూ తెలిపింది రష్మిక. మరోవైపు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్‌ఫ్రెండ్', సల్మాన్‌ఖాన్–మురుగదాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'సికిందర్', అలాగే ధనుష్–శేఖర్ కమ్ముల ఫిల్మ్ 'కుబేర' చిత్రాల్లో రష్మిక నటిస్తోంది.

## నన్ను రాజకీయాల్లోకి లాగకండి

### లైలా హీరో విష్వక్ సేన్ పోస్ట్

'లైలా' ప్రీరిలీజ్ వేడుకలో నటుడు పృథ్వీ చేసిన రాజకీయ వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. దీనిపై విష్వక్ సేన్, చిత్ర నిర్మాత సాహు గారపాటి ఇప్పటికే క్షమాపణలు చెప్పారు. అయినా 'లైలా'కు వ్యతిరేకంగా ఎక్స్ వేదికగా పోస్టులు మాత్రం ఆగడం లేదు. తాజాగా దీనిపై విష్వక్‌సేన్ మరోసారి స్పందించారు. తనను, తన సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దంటూ పోస్ట్ పెట్టారు. ఈ సినిమా పాట పోస్టర్‌లను విష్వక్ సేన్ షేర్ చేశారు. ఈ ఫొటోలో ఉంది సోనూ మోడల్.. ఫిబ్రవరి 14న మీ ముందుకు వస్తున్నాడు' అని అన్నారు. ఇక ఎక్స్‌లో ట్రెండ్ అవుతోన్న బాయ్‌కాట్ లైలా హ్యాష్‌ట్యాగ్ గురించి మాట్లాడుతూ.. 'నేను ప్రతిసారీ తగ్గను. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో జరిగిన దానికి నిన్న మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పాను. అతిగా ఆలోచించొద్దు. ప్రశాంతంగా ఉండండి. మళ్లీ చెబుతున్నాను.. నేను నటుడిని మాత్రమే. నన్ను, నా సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దు' అని విష్వక్‌సేన్ చెప్పారు. విష్వక్‌సేన్ హీరోగా దర్శకుడు రామ్‌నారాయణ్ తెరకెక్కించిన చిత్రమే 'లైలా' ఆకాంక్ష శర్మ హీరోయిన్. ఈసందర్భంగా ఇటీవల నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో.. తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణ విశేషాలు చెబుతూ 150 మేకల్లో చివరకు 11 మిగిలాయని నటుడు పృథ్వీరాజ్ చెప్పడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.







## ఏంటి.. ప్రభాస్ ఫ్రీగా నటించేశాడా?

ప్రభాస్ కన్నప్ప చిత్రంలో రుద్రుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీ కోసం ప్రభాస్ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఫ్రీగా నటించేశాడట. ఈ మేరకు విష్ణు తాజాగా జాతీయ మీడియాతో చెప్పిన విషయాలు అందరినీ ఆకట్టుకుంటు న్నాయి. మోహన్ లాల్ సైతం ఈ మూవీ కోసం ఫ్రీగానే పని చేశాడట. ఇలా ఎన్నో విశేషాలతో వస్తోన్న కన్నప్పపై ప్రస్తుతం పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. మంచు కన్నప్ప సినిమా కోసం ప్రభాస్ ఒక్క ర్పూపాయి కూడా తీసుకోకుండా ఫ్రీగా నటించేశాడట. పైగా కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ అయితే.. రెమ్యూన రేషన్ ఇచ్చేంత పెద్దవాడివి అయి పోయావా? అని విష్ణుని అడిగాడట. అలా ప్రభాస్, మోహన్ లాల్ వంటి వారు కన్నప్పకి ఫ్రీగానే పని చేశారని విష్ణు మంచు చెప్పుకొచ్చాడు. తాజాగా విష్ణు నేషనల్ మీడియాతో మాట్లాడిన ఈ విషయాలు సోషల్ మీడియాలో, మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్నేహం కారణంగానే వారిద్దరూ ఫ్రీగా కన్నప్పలో నటించారని విష్ణు చెప్పుకొచ్చాడు. విష్ణు ముందు నుంచీ ఈ కన్నప్ప మీద ఎంతో నమ్మకం పెట్టుకున్నాడు. మోహన్ బాబు ఈ ప్రాజెక్టుని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాడో అందరికీ తెలిసిందే. వంద కోట్లతో ఈ మూవీ తీస్తానని మోహన్ బాబు చెప్పినప్పుడు అంతా నవ్వుకున్నారు. ఈ చిత్రంలో ఎవ్వరూ ఊహించని స్టార్స్ నటిస్తారంటే అంతా జోక్ అనుకున్నారు. కానీ మోహన్ బాబు చెప్పినట్టే.. అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్ వంటి వారంతా ఈ చిత్రంలో నటించేశారు. ఈ ఇద్దరూ కూడా ఒక్క రూపాయి తీసుకోకుండా ఫ్రీగా నటించేశారట. ఈ విషయాలన్నీ కూడా ఇప్పుడు మంచు విష్ణు చెప్పుకొచ్చాడు. ప్రభాస్ ఈ మూవీ కోసం ఏం తీసుకోలేదని, కథ చెప్పిన వెంటనే.. డేట్, టైం చెప్పమని.. వచ్చి షూటింగ్ చేస్తానని అన్నాడట. మోహన్‌లాల్ వద్దకు వెళ్లినప్పుడు రెమ్యూనరేషన్ గురించి మేనేజర్‌తో మాట్లాడాలా అని మోహన్‌లాల్ అడిగినప్పుడు.. అంత పెద్ద వాడివి అయ్యావా? అని మోహన్ లాల్ అన్నాడట. ఈ శివరాత్రికి శివా శివా శంకరా అనే పాటే మార్మోగిపోయేలా ఉంది.

## దబిడిదిబిడి పాట

### కొరియోగ్రఫీపై విమర్శలు

'డాకు మహారాజ్'లో అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణతో కలిసి నటించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా. ఇందులో బాలయ్యతో కలిసి ఆమె 'దబిడి దిబిడి' పాటకు డ్యాన్స్ చేశారు. ఈ పాట విడుదలైన సమయంలో కొరియోగ్రఫీపై వచ్చిన కాంట్రవర్సీ గురించి తాజాగా ఊర్వశీ రౌతేలా స్పందించారు. ప్రేక్షకుల నుంచి ఈవిధమైన స్పందన తాను అస్సలు ఊహించలేదని అన్నారు. ఆ పాట, అందులోని స్టెప్పులను ప్రేక్షకులు ఆదరిస్తారనుకున్నానని ఆమె చెప్పారు. కానీ, ఈవిధంగా మాట్లాడతారని తాను అస్సలు అనుకోలేదని తెలిపారు. 'రిహార్సల్స్ అంతా ప్రశాంతంగా జరిగింది. అన్ని పాటలకు ఏవిధంగా కొరియోగ్రఫీ ఉంటుందో అదేవిధంగా ఈ పాటకూ చేశాం. శేఖర్ మాస్టర్ ఈ పాటకు డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పటికే నాలుగుసార్లు ఆయనతో కలిసి వర్క్ చేశాను. ఆయన స్టెప్పులు చెప్పినప్పుడు నాకు ఏమాత్రం విభిన్నంగా లేదా అభ్యంతరకరంగా అనిపించలేదు. సాధారణమైన స్టెప్పుల మాదిరిగానే భావించా. కానీ, పాట విడుదలయ్యాక సోషల్‌మీడియాలో వచ్చిన విమర్శలు చూసి షాకయ్యా. కొరియోగ్రఫీని ప్రేక్షకులు తప్పుపట్టడానికి కారణం ఏమిటో అంచనా వేయడానికి కూడా సమయం లేకపోయింది. అంతా సడెన్‌గా జరిగిపోయింది. రిహార్సల్స్ చేస్తున్నప్పుడు ఇలాంటి విమర్శలు వస్తాయని మేము అస్సలు ఊహించలేదు. రిహార్సల్స్ క్లిప్స్ విడుదల చేసినప్పుడు ఎలాంటి విమర్శలు రాలేదు' అని ఊర్వశీ రౌతేలా తెలిపారు. ఏదేమైనా సోషల్‌మీడియా వేదికగా కొంతమంది కావాలని చేసే వ్యాఖ్యలను తాను పట్టించుకోనని అన్నారు. వివరణాత్మక విమర్శలను తాను స్వాగతిస్తానని చెప్పారు. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'డాకు మహారాజ్'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఇది విడుదలైంది.



ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక






## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో
# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి
- కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా
- ప్రతి పక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్







**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని రాంనగర్ కాలనిలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై వస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అవినీతి పాలనను ఎండగట్టాలని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాల న్నారు. కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

### జాతీయ మీన్స్ కం మెరిట్‌కు జిల్లా నుండి ఎంపికైన ఏకైక
## ఉర్దూ మీడియం విద్యార్థి



**నిర్మల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న మీన్స్ - కమ్- మెరిట్ స్కాలర్షిప్ పథకంలో నిర్మల్ జిల్లాకు చెందిన ఉర్దూ మాధ్యమ విద్యార్థిని సాదియా నాజ్ ఎంపికైంది. కుంటాల మండలంలోని ఓలా ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సాదియానాజ్ గత సంవత్సరం నవంబర్ మాసంలో నిర్వహించిన అర్హత పరీక్షలో పాల్గొని జిల్లాలోని ఉర్దూ మీడియం పాఠశాలల్లోకెల్లా ఎంపిక కావడం అభినందనీయం. ఈ ఎంపికతో ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం 12,000 చొప్పున స్కాలర్షిప్ చెల్లించనుంది. ఈ స్కాలర్షిప్ నాలుగు సంవత్సరాలు వరుసగా పొందనుంది. జిల్లా నుండి ఉర్దూ మాధ్యమం నుండి ఎంపికైన ఏకైక విద్యార్థిని కావడంతో పలువురు ఈమెను అభినందించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ కనీజ్ ఫాతిమా ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ ఈ సన్మాన కార్యక్రమంలో ఓలా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాహుల్ కుమార్ ఉపాధ్యాయులు ఎహ్తెషాం, ఇబ్రహీం ఉల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

### దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఖానాపూర్
## నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్





**ఉట్నూర్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో హాజ్రత్ సయ్యద్ సాదక్ పంజాబీ రేహమతులయే దర్గా ఉత్సవాలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ముందుగా దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో అభివృద్ధి పనులు చేపట్టండి



**ఇచ్చోడ, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని కుమార్‌ను గురువారం కలిసి ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పలు అభివృద్ధి పనుల గురించి వినతి పత్రం ఇచ్చారు. ఆర్మూర్ నుండి అదిలాబాద్ వరకు వయా నిర్మల్ రైల్వే లైన్ సర్వే పనులు పూర్తి అయ్యాయని, డీపీఆర్, అంచనాలను సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి తెప్పించి త్వరలో మంజూరు ఇవ్వాలని కోరారు. రెబ్బెన వద్ద గల ఎల్సీ 71 ఆర్ఓబీ టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని, కాజీపేట నుండి హౌరా, పెద్దపల్లి, మంచిర్యాల, కాగజ్‌నగర్ మీదుగా భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌ను సిర్పూర్ (టీ) వరకు పొడిగించాలని కోరారు. నాందేడ్ నుండి కొన్ని రైళ్లను ఆదిలాబాద్ వరకు పొడిగించాలని, కాగజ్ నగర్ స్టేషన్ ను అమృత్ పథకం లో చేర్చి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. బాసర, రెబ్బెన, కాగజ్నగర్ స్టేషన్లో పలు రైళ్లను ఆపాలని కోరారు. దాంతో సమస్యలు పరిష్కరించాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.

### సస్పెండ్ అయిన ఉపాధ్యాయులను
## తక్షణం పునర్నియమించాలి

**నిర్మల్, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
బిట్ కాయిన్ దందాలో ఆరోపణలు ఎదుర్కొని మూడు నెలలు జైల్లో గడిపి రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన బెయిల్‌పై విడుదలైన ఉపాధ్యాయులను తక్షణం పునర్ నియామకం చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రాజేష్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయులతో పాటు ఇతర ఇద్దరు ఉద్యోగులు సైతం మూడు నెలలు జైలు జీవితం గడిపి వచ్చిన వెంటనే ఆ ఉద్యోగులను ఆయా శాఖల ఉన్నతాధికారులు నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. కానైతే, విద్యాశాఖలో ముగ్గురు ఉపాధ్యాయులను ఇప్పటివరకు సస్పెన్షన్ ఎత్తివేసి పునర్ నియామకం చేయకపోవటం సమంజసం కాదన్నారు. తక్షణం జిల్లా విద్యాశాఖ అధికారి పెండింగ్ ఎంక్వయిరీని పెట్టి ఆ ఉపాధ్యాయులను పునర్ నియామక ఉత్తర్వులను జారీ చేయాలని డిమాండ్ చేశారు.

## బీజేపీ నేత మరప రాజును పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఎస్టి కాలనీకి చెందిన బీజేపీ నాయకులు మరప రాజు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. తన వంతుగా రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



### మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన
## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాత సమాచారం)**
మండలంలోని శంకర్ గూడా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్-దుబ్బగూడ గ్రామవాసి తుమ్రం లక్ష్మణ్ అనారోగ్యంతో బాధపడుతూ రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు తన వంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

